## ఆర్టీసీ బస్సుల్లో మరిన్ని సేవలు

మాట్లాడుతున్న ఆర్ఎం వరప్రసాద్, బాలాజీ, విజయభాను తదితరులు

కాచిగూడ, మార్చి 4: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల మరిన్ని సేవలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హైదరాబాద్ రీజినల్ మేనేజర్ వరప్రసాద్ అన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని అక్టోబర్ 18వ తేదీ నుంచి 30 తేదీ వరకు ఆర్టీసీలో ప్రయాణించిన 5 గురు మహిళలు, 5గురు పురుషులను లక్కీ డ్రా ద్వారా విజేతలుగా ఎంపిక చేసి, సోమవారం కాచిగూడ ఆర్టీసీ టర్మినల్ కార్యాలయంలో 10 మందికి ఆర్ఎం వరప్రసాద్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ రైల్వే డైరెక్టర్ బాలాజీ, డీవీఎం సీఆర్ఎం ఆర్ విజయభాను, డీవీఎం హయత్‌నగర్ సుచరిత, డీవీఎం హెచ్ఆర్ జగన్, కాచిగూడ డిపో మేనేజర్ రఘు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌తో మల్లికార్జున్

కాచిగూడ, మార్చి 4: కురివిలోని శ్రీ వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ అన్నారు. కురివి శ్రీ వీరభద్రస్వామి పాలకమండలి 15 మంది సభ్యులను ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ సోమవారం ప్రకటించారు. అందులో హైదరాబాద్ నుంచి కాసుల మల్లికార్జున్ కురివి శ్రీ వీరభద్రస్వామి నూతన ట్రస్టీగా ఎన్నికయ్యారు.

# విద్యా వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్రంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు

- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రభుత్వాలు బాధ్యతతో పనిచేయాలి : ఎమ్మెల్యే గోపాల్

కవాడిగూడ, మార్చి 4: విద్యా వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని రాష్ట్ర రోడ్డు రవాణ, బీసీ వెల్ఫేర్ శాఖల, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు సోమవారం ముషీరాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ. 57 లక్షలతో మౌళిక వసతులు, అలాగే సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్(ఎస్ఆర్‌డీ) సంస్థ సహకారంతో డాక్టర్ విజయ్ కుమార్ దాట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 3 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ముషీరాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రం(యూపీహెచ్‌సీ)ని ఆయన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్‌కుమార్‌యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, కార్పొరేటర్ గౌసొద్దీన్ తహా, డీఈఓ రోహిణి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి, డాక్టర్ విజయ్ కుమార్ దాట్ల ఫౌండేషన్ ట్రస్టీ, ప్రముఖ బీఈ కంపెనీ డైరెక్టర్ ఇందిరతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 'మన బడి–మన బస్తీ' కార్యక్రమంలో భాగంగా పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో వలసతుల లేమితో బాధపడకుండా కార్పొరేట్ విద్యాసంస్థల స్థాయిలో ఏర్పాట్లు చేసి మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ దవాఖానలను సైతం ఆధునీకరించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. డాక్టర్ విజయకుమార్ దాట్ల ఫౌండేషన్, బీఈ కంపెనీ యాజమాన్యం మానవతా దృక్పథంతో మూడు కోట్ల రూపాయలు భవన నిర్మాణానికి ఇవ్వడంతో పాటు మరో 12 లక్షలతో దవాఖాన ఫర్నిచర్ ఏర్పాటుకు నిధులు ఇవ్వడం అభినందనీయమని అన్నారు.

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ప్రజా అవసరాలు తీర్చేలా ప్రభుత్వాలు, వాణిజ్య, స్వచ్ఛంద సంస్థలు సామాజిక బాధ్యతతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్, ఫౌండేషన్ కమిటీ చైర్మన్ ఐవీ కృష్ణారావు, ఎస్ఆర్‌డీ సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జైసింహ, ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వరూపారాణి, భోలక్‌పూర్, కవాడిగూడ, గాంధీనగర్ డివిజన్ల అధ్యక్షులు వై.శ్రీనివాస్‌రావు, వీ. శ్యామ్ యాదవ్, రాకేశ్‌కుమార్, మాజీ కార్పొరేటర్లు వాజీద్ హుస్సేన్, కల్పనా యాదవ్, శివ ముదిరాజ్, దీన్ దయాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగభూషణం, సురేశ్‌కుమార్, ఎస్‌పీహెచ్ ఓలు డాక్టర్ పద్మజ, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్
- దోమలగూడలో రూ. 27 లక్షలతో డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులు ప్రారంభం

దోమలగూడ మీ సేవా కేంద్రం వద్ద డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, మార్చి 4: డివిజన్‌లో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఈ మేరకు సోమవారం కవాడిగూడ డివిజన్ దోమలగూడలోని ఈ సేవా వద్ద రూ. 12 లక్షలు, పూల్‌బాగ్‌లో రూ. 5 లక్షలు, అంబేద్కర్ నగర్‌లో రూ. 10 లక్షలతో డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ గోడ్పల రచనశ్రీ, జలమండలి డీజీఎం కార్తిక్‌రెడ్డి, సెక్షన్ మేనేజర్ శ్రీధర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జైసింహతో కలిసి ఆయన ప్రారంభించారు. డివిజన్‌లో ఇప్పటికే కోట్లాది రూపాయలతో తాగునీటి, డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులతో పాటు వీడీసీసీ రోడ్లు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. డివిజన్‌లో ఎక్కడైనా సమస్యలు తలెత్తుతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎన్‌డీ సాయికృష్ణ, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్. యాదగిరి, ఆర్. రాజేశ్, టి. ప్రభాకర్, రాజశేఖర్‌గౌడ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరి

కార్వాన్ పట్టణ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్

కార్వాన్, మార్చి4 : తల్లిదండ్రులు తమ చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని కార్వాన్‌లోని పట్టణ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. గత కొన్నేండ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో 5 ఏండ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న విషయం తెలిసిందే. ఇదే క్రమంలో మార్చి 3న దేశ వ్యాప్తంగా చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ ప్రారంభమైందని తెలిపారు. ఈ క్రమంలో 3న పోలియో చుక్కలు వేయించనివారు మార్చి 6వ తేదీ వరకు స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో పోలియో చుక్కలు వేయించవచ్చని అన్నారు.

## కాచిగూడ డివిజన్ అభివృద్ధికి కృషి

నీటి కాలువ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉమారమేశ్‌యాదవ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు

కాచిగూడ, మార్చి 4: డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. బర్కత్‌పురలో నీటి కాలువ పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని స్థానికుల ఫిర్యాదు మేరకు సోమవారం కార్పొరేటర్, కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి పర్యటించి పనులను పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, సుభాష్‌పటేల్, మల్లికార్జున్, సంతోష్, భీంరాజ్, రవియాదవ్, మల్లికార్జున్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం

కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డితో కలిసి డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, మార్చి 4 : బాగ్‌అంబర్‌పేట డివిజన్ మల్లికార్జుననగర్, తురాబ్‌నగర్‌లలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను డివిజన్ కార్పొరేటర్ బి.పద్మా వెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో నూతన డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోనే అధిక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ డీజీఎం విష్ణువర్ధన్ రావు, ఏఈ మాజిద్, సోమయ్య, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు శ్రీరాములుముదిరాజ్, అఫ్రోజ్‌పటేల్, చంద్రశేఖర్‌గౌడ్, టి. రమేశ్, మిర్యాల శ్రీనివాస్, క్రాంతి, జె. బాల్‌రాజు, నరహరి, శ్రీహరి, మిర్యాల రవీందర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా దసరా లక్కీడ్రా

సుల్తాన్‌బజార్, మార్చి 4: ప్రయాణికుల సంక్షేమమే లక్ష్యంగా టీఎస్ఆర్‌టీసీ చేపడుతున్న కార్యక్రమాలు ఆదరణ పొందుతున్నాయని ఎల్‌బీనగర్ ట్రాఫిక్ డీసీపీ వి. శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు సోమవారం మహాత్మా గాంధీ బస్‌స్టేషన్‌లో గత యేడాది దసరా పండుగ నేపథ్యంలో అక్టోబర్ 18 నుంచి 30 మధ్య ప్రయాణించిన టిక్కెట్‌ల లక్కీ డ్రాను ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి తీశారు. ఈ సందర్భంగా ఆయన రంగారెడ్డి రీజియన్ రీజనల్ మేనేజర్ బి.రాజుతో కలిసి డి.సునీత, ఎస్.విజయలక్ష్మి, వైశాలి, డి. హర్షిణి, హెచ్ కళావతి, రామచంద్రం, నరహరి, అఖిల్, విఠల్, పి. శ్రీధర్ విజేతలను ప్రకటించారు. ఈ లక్కీడ్రాలో 10 మందికి ఒక్కొక్కరికీ రూ. 9,900 నగదు బహుమతులను అందించనున్నట్లు ఆయన తెలిపారు. టీఎస్ఆర్‌టీసీ డిప్యూటీ ఆర్ఎం(ఎం) సరిరాం, వీ అండ్ ఎస్‌వో మహంకాళి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి కల్యాణం

కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

చాంద్రాయణగుట్ట,మార్చి 4 : చాంద్రాయణగుట్ట శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. ఈ నెల 2వ తేదీన ప్రారంభమైన వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం భక్తుల కోలాహలం నడుమ స్వామి వారి కల్యాణ వేడుకలు కమనీయంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో ఏసీపీ రుద్రభాస్కర్ దంపతులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు రుద్రభాస్కర్ దంపతులకు స్వామి వారి ప్రతిమను అందజేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. సోమవారం జిల్లా శాఖ కార్యాలయంలో మనోరమ స్వామి గౌడ్, ఈఎస్ఐ ఆసుపత్రి సివిల్ సర్జన్ డాక్టర్ కేబీ సంధ్య, షాదాన్ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సోమవతి, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి, శాఖ అధ్యక్షుడు ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ సతీమణి సీమా ముజీబ్, ప్రభుత్వ డెంటల్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కుమారి బి. రేచల్ తదితరులు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో కేక్ కట్ చేసి సంబురాలు చేపట్టారు. ఈ సంధర్భంగా పలువురు మహిళలను సన్మానించారు.

– సుల్తాన్‌బజార్, మార్చి 4

## అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన

కళాకారులను సత్కరించిన నిర్వాహకులు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 4 : మహాశివరాత్రిని పురస్కరించుకుని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో వివేక చూడామణి మహాశివరాత్రి కళా ఉత్సవ్ శీర్షికతో సాగిన కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు అలరించాయి. నృత్య గురువు ఆచార్య చూడామణి శిష్య బృందం వేదికపై తమదైన శైలిలో నర్తించి భారతీయ శాస్త్రీయ సంప్రదాయ నృత్యాల విశిష్టతను ఆహూతులకు పంచారు. నృత్య కళావికాసానికి దశాబ్దాలుగా సేవలందించిన ప్రముఖ నాట్యాచార్యులు పసుమర్తి రామలింగశాస్త్రి దంపతులను ఈ సందర్భంగా నిర్వాహకులు గురువందనంతో సత్కరించారు.

## కాంగ్రెస్ పథకాల పండుగ

జీరో కరెంటు బిల్లును అందజేస్తున్న శంభుల శ్రీకాంత్‌గౌడ్, ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్

అంబర్‌పేట, మార్చి 4 : కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల పండగ రాష్ట్ర మంతటా జరుగుతున్నదని టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అమలుపరిచిన గృహజ్యోతి పథకంకింద 200 యూనిట్ల ఉచిత కరెంటు జీరో బిల్లును బాగ్‌అంబర్‌పేట డివిజన్ సాయిబాబానగర్‌లో సోమవారం వీరు పర్యవేక్షించారు. అంబర్‌పేట నియోజకవర్గంలో గృహజ్యోతి పథకం కింద 18వేల పైచిలుకు కుటుంబాలు లబ్ధిపొందాయని తెలిపారు. కార్యక్రమంలో లైన్‌మెన్ జగన్మోహన్ రెడ్డి, సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రికి ఏర్పాట్లు చేపట్టాలని వినతి

లంగర్‌హౌస్ డివిజన్ బాపూనగర్‌లో ఉన్న శివాలయ వద్ద శివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని కోరుతూ జీహెచ్ఎంసీ సర్కిల్ –13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖకు స్థానిక నాయకులు జెన్న సుధాకర్ సోమవారం వినతిపత్రం అందించారు. దీనికి స్పందించిన డిప్యూటీ కమిషనర్ తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

– మెహిదీపట్నం మార్చి 4

## బీబీ పాటిల్‌కు సత్కారం

అబిడ్స్, మార్చి 4 : జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను బజరంగ్ సేన ప్రతినిధులు సన్మానించారు. నాంపల్లిలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో బజరంగ్‌సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు, సేన ప్రతినిధులు సూర్య శుక్లా, మనోజ్ మొగల్‌గిద్ది, వెంకటేశ్ కులకర్ణి, ఆనంద్‌మిశ్రా, రామేశ్వర్ మిశ్రాలు బీబీ పాటిల్‌ను కలిసి సత్కరించి, అభినందనలు తెలిపారు.

## సర్దార్‌సింగ్ మరణం తీరని లోటు

మెహిదీపట్నం, మార్చి 4 : గోల్కొండ హిందూ సేవా సమాజ్ అధ్యక్షుడు టి. సర్దార్‌సింగ్(85)సోమవారం అనారోగ్యంతో కన్నుమూశారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కన్నుమూశారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. లంగర్‌హౌస్ సంగం బావూ ఘాట్‌లో సర్దార్ సింగ్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఆయన మృతి పట్ల గోల్కొండ మైత్రి పీస్ కమిటీ అధ్యక్షుడు సిరుగుమల్లె రాజు వస్తాద్, ఏసీపీ సయ్యద్ ఫయాజ్, నాయకులు బాలప్రసాద్ తివారి, శోభాపాండే సంతాపం వ్యక్తం చేశారు.

## ఫలక్‌నుమా ఇన్స్‌స్పెక్టర్‌గా అదిరెడ్డి

చాంద్రాయణగుట్ట, మార్చి 4 : ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా సోమవారం కె. ఆదిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. స్టేషన్ పరిధిలో ఎవరికి ఏ అన్యాయం జరిగినా నేరుగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు.

## స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా నసీరుద్దీన్

మెహిదీపట్నం మార్చి 4: జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడుగా నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ రెండోసారి ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం జీహెచ్ఎంసీ రిటర్నింగ్ అధికారికి నసీరుద్దీన్ తన నామినేషన్ పత్రాలను అందజేశారు.

# పేదలకు విద్య, వైద్యం అందేలా చూడాలి

- ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్‌రావు

సుల్తాన్‌బజార్ దవాఖానలో నిర్మించిన నూతన రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్‌రావు, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాజ్యలక్ష్మి, కార్పొరేటర్ డాక్టర్ సురేఖ

సుల్తాన్‌బజార్, మార్చి 4 : రాజకీయాలకు అతీతంగా పేదలకు విద్య, వైద్యం అందేలా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధుల పై ఉందని ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్‌రావు అన్నారు. ఈ మేరకు సోమవారం కోఠిలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖానలో ఆయన సీడీపీ కోటాలో రూ.37 లక్షల నిధులతో నిర్మించిన నూతన వీడీసీసీ రోడ్డును ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి స్థానిక కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాశ్‌భీష్వ, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కే రాజ్యలక్ష్మి, నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్, దిలీప్, మనోహర్‌బాబుతో కలిసి ప్రారంభించారు. దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి,ఆర్ఎంవో సీహెచ్ ప్రభాకర్‌ల విన్నపం మేరకు ఎమ్మెల్సీ కోటా సీడీపీ నిధుల నుంచి సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. ఉస్మానియా, గాంధీ, నిలోఫర్, ఎంఎన్‌జే క్యాన్సర్, నల్లకుంట ఫీవర్ హాస్పిటల్, సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన, నిజాం కళాశాల తదితర ప్రాంతాలలో ఆర్‌వో ప్లాంట్లు, సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. దవాఖానలో పేద గర్భిణులకు ఎంతో మెరుగైన సేవలను అందిస్తున్న దవాఖాన సూపరింటెండెంట్‌ని, వైద్య సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆర్ఎంవో సీహెచ్ ప్రభాకర్, ఈఈ గురుప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గారెడ్డికి జాతీయ సేవారత్న అవార్డు

చిక్కడపల్లి, మార్చి 4 : సంఘ సేవకుడు, ఫ్యామిలీ కౌన్సెలర్ బి. దుర్గారెడ్డికి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ సేవారత్న అవార్డు దక్కింది. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ దుర్గారెడ్డికి అవార్డును అందించారు. దుర్గారెడ్డి పేదపిల్లల చదువుల కోసం ఆర్థిక సాయం చేయడంతో పాటు అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఫ్యామిలీ కౌన్సెలింగ్ ద్వారా ఎన్నో జంటలను ఒక్కటి చేశారు.

# విద్యారంగం బలోపేతానికి ప్రణాళిక విడుదల చేయాలి

- ప్రొఫెసర్ కోదండరామ్

సమావేశంలో మాట్లాడుతున్న కోదండరాం

చిక్కడపల్లి, మార్చి 4 : విద్యారంగం బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికను విడుదల చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ)రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, పెండింగ్ స్కాలర్‌షిప్ రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోదండరామ్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి పేద విద్యార్థులను శారీరకంగా మానసికంగా బలంగా తయారు చేయాలన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ ప్రజాస్వామ్య వేదిక నాయకుడు ప్రొఫెసర్ వినాయక్ డ్డి, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ కొండ నాగేశ్వరరావు, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్, ఏఐడీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశ్, గ్యార నరేశ్ పాల్గొన్నారు.

## పుట్‌పాత్ ఆక్రమణలను తొలగించండి

అంబర్‌పేట, మార్చి 4 : గోల్నాక డివిజన్ జైస్వాల్‌గార్డెన్‌లోపలకు ప్రవేశించే రెండు ప్రధాన మార్గాల మలుపు వద్ద పుట్‌పాత్‌లను ఆక్రమించి చేస్తున్న వ్యాపారాలను తొలగించాలని కోరుతూ జైస్వాల్‌గార్డెన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు సి.శ్రీనివాస్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బి.మధుసూదనాచారి తదితరులు ఏఎంసీ బి. రవీందర్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ టి. వేణులకు ఫిర్యాదు చేశారు.

## ఎరుకుల సంఘం సమస్యలు పరిష్కరించండి

మెహిదీపట్నం మార్చి 4 : ఎరుకుల కులస్తుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని మాజీ ఎంపీ, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కి గౌడ్ అన్నారు. సోమవారం రాష్ట్ర ఎరుకుల సంఘం నాయకులు మధుయాష్కి గౌడ్‌ను కలిసి ఎరుకుల కులస్తుల సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరాకుల కృష్ణ, బూడ సత్యనారాయణ, యాదగిరి, రఘు, శ్రీను, డి. కృష్ణ, కె. రవి, ఆర్. నర్సింహ, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాచిగూడ ఇన్స్‌స్పెక్టర్‌గా లక్ష్మీకాంత్‌రెడ్డి

కాచిగూడ, మార్చి 4: బహదూర్‌పుర పోలీస్‌స్టేషన్‌లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన 2007 బ్యాచ్‌కు చెందిన పి.లక్ష్మీకాంత్‌రెడ్డి కాచిగూడ ఇన్స్పెక్టర్‌గా సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. బహదూర్‌పుర డీఐగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీకాంత్‌రెడ్డిని కాచిగూడ సీఐగా బదిలీ చేస్తూ నగర కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## షాహినాయత్‌గంజ్, మంగళ్‌హాట్ సీఐలు బాధ్యతల స్వీకరణ

షాహినాయత్‌గంజ్ సీఐ బాలుచౌహాన్

మంగళ్‌హాట్ సీఐ ఎం. మహేశ్

- మంగళ్‌హాట్ పోలీస్‌స్టేసన్ నూతన ఇన్స్పెక్టర్‌గా ఎం. మహేశ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు